1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 164    ఆదివారం 21 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనలో 70 లక్షల మందికి ఉద్యోగాలు: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 20)
'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎం-వీబీఆర్‌వై) కింద దేశంలో ఇప్పటివరకు 70 లక్షల మందికిపైగా యువత ఉద్యోగాలు పొందారని ప్రధాని మోదీ తెలిపారు. తొలిసారి ఉద్యోగాలు పొందినవారికి, వారి యజమానులకు రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాలను ఆయన బదలాయించారు. ప్రభుత్వం, యువత, పరిశ్రమలు కలిసి పనిచేస్తే ఉద్యోగాలు అనేకరెట్ల మేర పెరుగుతాయని ▶మిగతా 2లో

## చిన్నారులతో కలిసి రాగి జావ తాగిన సీఎం చంద్రబాబు..

లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు
చిన్నారులతో కలిసి నేలపై కూర్చుని రాగి జావ సేవించిన ముఖ్యమంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నారులతో కలిసిపోయారు. వారితో పాటే నేలపై కూర్చుని రాగి జావ తాగారు. పల్నాడు జిల్లా చిలకలూరి పేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నాడు ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. ▶మిగతా 2లో

## ట్రంప్ తంటాలకు నెతన్యాహు గండి లెబనాన్‌పై మరోసారి దాడులు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 20)
పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానా తంటాలు పడుతుంటే.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆ ప్రయత్నాలకు గండికొడుతున్నారు. శనివారం దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులు చేసింది. హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించినట్టే అంగీకరించి మళ్లీ దాడులు చేసింది. దాంతో లెబనాన్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ▶మిగతా 2లో



## ఇదే అసలైన శివసేన: అమిత్ షా

శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు లేవన్న అమిత్ షా
ఏక్ నాథ్ షిండేదే అసలైన శివసేన అని వ్యాఖ్య
శివసేన పూర్తిగా షిండే నేతృత్వంలో నడుస్తోందన్న కేంద్ర హోంమంత్రి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 20)
మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన (యూబీటీ) శిబిరంలో అంతర్గత తిరుగుబాటు భయాలు నివురు గప్పిన నిప్పులా నడుస్తున్న తరుణంలో... కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శివసేనలో ఇకపై ఎలాంటి గ్రూపులు, విభజనలు లేవని.. ఏక్ నాథ్ షిండే నడిపిస్తున్నదే అసలైన, ఏకైక శివసేన అని ఆయన స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు.కొల్హాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ... "గతంలో రాజకీయ సమీకరణాలు చూసి మనం ఏక్ నాథ్ షిండే వర్గాన్ని 'శివసేన షిండే గ్రూప్' అని ప్రత్యేకంగా పిలవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు మహారాష్ట్రలో అలాంటి గ్రూపుల ముచ్చటే లేదు. రాష్ట్రంలో ఉన్నది ఒకే ఒక్క ఒరిజినల్ శివసేన. అది పూర్తిగా ▶మిగతా 2లో

# చంద్రబాబు ఒక కర్మ యోగి..

## ఆయనలా ప్రతీ సీఎం పనిచేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక యోగి, కర్మ యోగి అని, ఆయనలా దేశంలోని ప్రతి ముఖ్యమంత్రి పనిచేస్తే 'వికసిత్ భారత్' లక్ష్యం 2047 కంటే ముందే సాకారం అవుతుందని యోగా గురువు బాబా రాందేవ్ ప్రశంసించారు. శనివారం ఉండవల్లిలోని ప్రజావేదిక వద్ద 'యోగాంధ్ర' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని, రాందేవ్ బాబా నిర్వహించిన యోగసాధనను ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా బాబా రాందేవ్ మాట్లాడుతూ.. "సీఎం చంద్రబాబు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు, కానీ నేను యోగా అతిథిగా వచ్చాను. ఈ వయసులో కూడా ఆయన ఎంతో ఆరోగ్యంగా, చురుకుగా ఉండటం స్ఫూర్తిదాయకం. చంద్రబాబు అభివృద్ధి, దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్', 'ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్',



'ఆత్మనిర్భర్ భారత్' వంటి లక్ష్యాల సాధనకు చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కొనియాడారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.అమరావతి నిర్మాణంపై కూడా రాందేవ్ బాబా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రజా రాజధాని అమరావతి ఇప్పుడు యోగ రాజధానిగా మారింది.

ఈ రాజధానిని పచ్చదనంతో, అద్భుతమైన అందాలతో తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడి ప్రకృతి సౌందర్యం స్విట్జర్లాండ్‌ను తలపిస్తోంది" అని కితాబిచ్చారు. అంతకుముందు ఉండవల్లి గుహల్లో కొలువైన పద్మనాభ స్వామిని దర్శించుకున్నానని, ▶మిగతా 2లో

## నాసిరకం మందుల చలామణిపై ఉక్కుపాదం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
నాసిరకం ప్రాణాధార మందులను త్వరగా గుర్తించి, వాటి విక్రయాలను నిరోధించడంలో విజయవాడ రాష్ట్ర ఔషధరి పరీక్ష ప్రయోగశాల కీలక పాత్ర పోషించబోతోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. నాసిరకం మందుల చలామణిపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ గవర్నర్‌పేటలో రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ భవన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో మార్కెట్‌లో మందుల దుకాణాలు, తయారీ సంస్థల నుంచి సేకరించే శాంపిళ్లు బాగా పెరిగాయని, ఇది నిఘా వ్యవస్థను పటిష్ఠం చేస్తోందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో కొత్త ల్యాబ్ అనూహ్య మార్పులు తీసుకురాబోతోందని ▶మిగతా 2లో

## జనం ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చేలా పనిచేద్దాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
ప్రజలు సమస్యలే జనసేన పార్టీ ఎజెండా అని జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశలు నెరవేర్చేలా పనిచేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యపై, సమాజాన్ని ప్రభావితం చేసే ప్రతి అంశంపై నాయకులు మాట్లాడాలని, వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లకుండా..కేవలం విధానపరమైన అంశాల మీద గట్టిగా ప్రశ్నించాలని సూచించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్‌లోని మణికొండలో పవన్ కల్యాణ్ ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులు, కొత్తగా పార్టీలో చేరిన వారినుద్దేశించి మాట్లాడారు.





## చుక్కల భూముల చిక్కులకు సెలవిక

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 1.90 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో విముక్తి కల్పించబోతున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖలో గత రెండేళ్లలో అమలు చేసిన సంస్కరణలు, సాధించిన లక్ష్యాల గురించి సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లకు వివరించారు. 'భూములు, రిజిస్ట్రేషన్లు, రీసర్వే విషయంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా రెండేళ్లలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం. గత ప్రభుత్వం భూముల యాజమాన్య హక్కులపై కల్పించిన అనిశ్చితిని తొలగించి ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరిస్తున్నాం' అని తెలిపారు. ▶మిగతా 2లో

## యోగా ఒక మతానికి పరిమితం కాదు.. అలా చూడటం మూర్ఖత్వం

వెంకయ్య నాయుడు
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా యోగా ఉత్సవాలు
ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అన్న వెంకయ్య నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా భారీ యోగా ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ▶మిగతా 2లో

## ఒకేరోజు 17 మంది పారిశ్రామికవేత్తలతో లోకేశ్ భేటీలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేయడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్... కోల్‌కతాలో నిర్వహించిన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీలో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం తర్వాత ఐదు గంటల వ్యవధిలో 17మంది పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. క్రాప్ వ్యాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టండి.. ▶మిగతా 2లో

## కులం పేరిట రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ యత్నం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)



రాష్ట్రంలో కాపు సామాజికవర్గాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైకాపా అధినేత జగన్ యత్నిస్తున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. ఇందుకు గాదె సాయికృష్ణ అనే యువకుడి అదృశ్యం ఘటనను వాడుకుంటున్నారని, అతడి ఇంటికి పరామర్శ పేరిట వెళ్లి నాటకాలాడారని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ▶మిగతా 2లో

## బీసీల హక్కుల సాధనకు సహకరించండి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 20)
బీసీల హక్కుల సాధన కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జులై 27, 28 తేదీల్లో చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆ సంఘం రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నూకానమ్మ కోరారు. తొలి రోజు జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా, ప్రదర్శన, ఆ తర్వాత రోజు జరిగే సెమినార్‌లో కూటమి పార్టీల ఎంపీలు, మంత్రులు మద్దతుగా పాల్గొనేలా చూడాలని విన్నవించారు. ఈ మేరకు సచివాలయంలో సీఎంను ఆమె కలిసి వినతిపత్రం అందించారు. ▶మిగతా 2లో



## చంద్రబాబు ఒక కర్మ యోగి..

ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగా ప్రేమికుడు, సర్వజన ప్రేమికుడు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ బాబా తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనలో 70 లక్షల మందికి ఉద్యోగాలు: మోదీ

మోదీ చెప్పారు. "ఈ పథకం ద్వారా ఉద్యోగాలతో లబ్ధిదారులకు సామాజిక భద్రత లభించింది. కొత్తగా ఉద్యోగాలు సృష్టించే సంస్థలను, యజమానులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. యువతకు-పరిశ్రమలకు మధ్య వారధిలా ఈ పథకం నిలుస్తుంది. యువత నైపుణ్యాలు, ఆకాంక్షలు, శక్తిసామర్థ్యాలు వికసిత భారత్‌కు మార్గం సుగమం చేస్తాయి" అని వివరించారు.

## చిన్నారులతో కలిసి రాగి జావ తాగిన సీఎం చంద్రబాబు..

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన సీఎం.. తన పర్యటనను అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం టీచర్, సహాయకురాలు ఆయనకు స్వాగతం పలికారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నెట్ జీరో' విధానంలో భాగంగా, రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కాలుష్యరహితంగా మార్చే కార్యక్రమానికి సీఎం ఇక్కడే శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.32 కోట్ల వ్యయంతో 44,346 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, స్టీల్ పాత్రలను పంపిణీ చేసే బృహత్తర పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా లింగంగుంట్ల అంగన్‌వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, కొత్త పాత్రలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం, అంగన్‌వాడీ సహాయకురాలు కొత్త ఇండక్షన్ స్టవ్‌పై సీఎం సమక్షంలోనే రాగి జావ తయారు చేశారు. చంద్రబాబు చిన్నారులతో కలిసి కింద కూర్చుని ఆ జావను స్వీకరించారు. ఆయన చర్య అక్కడున్న వారిని ఆకట్టుకుంది. పర్యటనలో భాగంగా పచ్చదనాన్ని ప్రోత్సహిస్తూ అంగన్‌వాడీ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్క నాటారు.

**అన్నదాతలకు అండగా.. ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు**

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మొదటి విడత ఆర్థిక సాయాన్ని ఆయన బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,125 కోట్లు జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రైతులతో ముఖాముఖి నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగవుతున్న పంటల వివరాలు, రైతుల అనుభవాలను అడిగి తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రంప్ తంటాలకు నెతన్యాహు గండి లెబనాన్‌పై మరోసారి దాడులు

పశ్చిమాసియాలో ఘర్షణలకు ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) ఖాతరు చేయకుండా.. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా పరస్పర భీకరదాడులు చేసుకున్నాయి. దాంతో యుద్ధం శాశ్వత ముగింపు కోసం

### మొదటిపేజీ తరువాయి

అమెరికా-ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా శుక్రవారం ప్రారంభం కావాల్సిన సంప్రదింపులు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా కాల్పుల విరమణకు అంగీకరించాయి. యూఎస్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించినప్పటికీ.. అది ఎంతకాలం కొనసాగుతుందో తెలియని అనిశ్చితి పరిస్థితి నెలకొంది. అన్నట్టుగానే కొన్ని గంటల వ్యవధిలోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లతో నబటియే ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో చేసిన దాడుల్లో నివాస భవనాలు ధ్వంసమయ్యాయని లెబనాన్ మీడియా సంస్థ వెల్లడించింది.

మరోవైపు నెతన్యాహు వ్యవహారశైలిపై ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణకు అంగీకరించాలని తాను వ్యక్తిగతంగా ఇజ్రాయెల్‌ను కోరినట్లు ఆయన ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. సంయమనం పాటించాలని ఆ దేశ అధికారులపై ఒత్తిడి తెచ్చానని ఘర్షణలు ఇలాగే కొనసాగితే ఇరాన్‌తో శాంతి ఒప్పందం దెబ్బతినే ప్రమాదం ఉందని వాదించినట్లు చెప్పారు. ప్రశాంతంగా ఉండాలని.. కొంచెం బుర్ర ఉపయోగించి నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించినట్లు తెలుస్తోంది.

## ఇదే అసలైన శివసేన: అమిత్ షా

షిండే నేతృత్వంలోనే నడుస్తోంది" అని అన్నారు. సభకు ముందు అమిత్ షా కొల్హాపూర్‌లోని అత్యంత పవిత్రమైన మాతా అంబాబాయి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మహారాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆలయ ఆధునికీకరణ, ప్రత్యేక కారిడార్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన 'అభివృద్ధి, వారసత్వం' అనే నినాదంతోనే దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం సాధ్యమవుతోందని అమిత్ షా చెప్పారు. ఇందులో భాగంగానే మహారాష్ట్రలోని అన్ని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలను ప్రభుత్వం అత్యంత వైభవంగా పునరుద్ధరిస్తోందని వెల్లడించారు.

## చుక్కల భూముల చిక్కులకు సెలవిక

**మేం తెచ్చిన సంస్కరణల ఫలితం**

ఒకే గ్రామానికి నెలలో నాలుగు రోజులు అధికారులు వెళ్లి.. అక్కడి ప్రజల సమస్యలు నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించేలా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాం. వైకాపా ప్రభుత్వం హక్కుదారులకు కూడా తెలియకుండా రీసర్వే చేయించింది. దీనివల్ల భూసంబంధిత సమస్యలపై ప్రభుత్వానికి దాదాపు 7.5 లక్షల ఫిర్యాదులు అందాయి. ప్రతి గ్రామంలో రీసర్వే చేసి.. భూ హక్కుదారుల నుంచి ఈకేవైసీ తీసుకున్న తర్వాతే పట్టాదారు పాసుపుస్తకాన్ని అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం రీసర్వే 2.0లో 4,331 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసింది. అన్‌సెటిల్డ్ ఎస్టేట్, ఇనామ్ భూముల సమస్యలనూ పరిష్కరించాం. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 120 ఏళ్లుగా 22ఎలో ఉన్న భూముల సమస్యకు పరిష్కారం చూపాం. శెట్టిపల్లిలో ఎప్పటి నుంచో ఉన్న సమస్యను పరిష్కరించి 2,111 మందికి హక్కు కల్పించాం. గ్రామ సర్వీసు ఇనామ్‌ల సమస్య పరిష్కరించి.. 1.33 లక్షల ఎకరాలు రిలీజ్ చేశాం. గత ప్రభుత్వం జగన్ ఫొటోతో ఇచ్చిన పాస్‌బుక్‌లో భూమి హక్కుదారు ఫొటో, ఖాతా నంబరు లేదు. మేం రాజముద్ర, హక్కుదారు ఫొటో, ఖాతా నంబరు, క్యూఆర్ కోడ్ వంటి 12 భద్రతా చర్యలతో ఇప్పటి వరకు 28 లక్షల పాసుపుస్తకాలు అందించాం. మరో ఏడాదిలో ప్రతి గ్రామంలో రీసర్వే పూర్తి చేసి, కొత్త పాసుపుస్తకాలు ఇస్తాం.

## యోగా ఒక మతానికి పరిమితం కాదు.. అలా చూడటం మూర్ఖత్వం

ముఖ్య అతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు... యోగా విశిష్టతపై అత్యంత స్పష్టమైన, కీలకమైన వ్యాఖ్యలు చేశారు. యోగాను ఒక మత కోణంలో చూసే వారిపై ఆయన తనదైన శైలిలో విరుచుకుపడ్డారు.

యోగా అనేది ఏ ఒక్క మతానికో, వర్గానికో పరిమితమైంది కాదని... దానికి మతాన్ని ఆపాదించి చూడటం ముమ్మాటికీ మూర్ఖత్వమే అవుతుందని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. "ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప అమూల్యమైన కానుక యోగా. ఇది కేవలం వ్యాయామం కాదు.. మనిషిని సమగ్ర మనిషిగా మార్చే అద్భుత సాధనం. మానవ చైతన్యానికి, సర్వమానవ సౌభ్రాతృత్వానికి ఇదొక నిదర్శనం. మానసిక ఒత్తిడిని దూరం చేసి, గుండె నిబ్బరాన్ని, ఆధ్యాత్మిక స్థైర్యాన్ని ఇచ్చే ఈ జీవన విధానాన్ని మన పూర్వీకులు మనకు అందించారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను ప్రతి ఒక్కరూ నిజం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... విశ్వవ్యాప్తంగా యోగాకు వస్తున్న గుర్తింపు మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా అనేది మన ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ శారీరక, ఆరోగ్య చింతన ఎంతో అవసరమని పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని మోదీ చొరవతోనే 12 సంవత్సరాల క్రితం యోగాకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని, నేడు ప్రపంచ దేశాలన్నీ యోగాను అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. డిప్రెషన్ లాంటి సమస్యలను దూరం చేయడానికి యోగా అద్భుతంగా పనిచేస్తుందని, పిల్లల నుండి పెద్దల వరకు అందరూ దీనిని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

## ఒకేరోజు 17 మంది పారిశ్రామికవేత్తలతో లోకేశ్ భేటీలు

ఐటీసీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ పురితో లోకేశ్ భేటీ అయ్యారు. క్రాప్ వ్యాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని, వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడగలిగే వంగడాల సృష్టి, అగ్రి ఫారెస్ట్రీ, ఆదర్శ గ్రామాల నిర్మాణంలో ఏపీతో కలిసి పని చేయాలని కోరారు. ఐటీసీ ఛైర్మన్ సంజీవ్‌పురి మాట్లాడుతూ.. ఐటీసీ సంస్థ ఇప్పటికే ఏపీలో ఇప్పటికే తమ సంస్థ నిర్వహిస్తున్న ప్రాజెక్టులు, హోటల్స్ గురించి వివరించారు. సీఎస్‌ఆర్ నిధులతో సుస్థిర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ద్వారా 361 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఏపీ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. విక్రమ్ సోలార్ ఛైర్మన్, ఎండీ జ్ఞానేశ్ చౌదరి, సీఈఓ అరుణ మిట్టల్‌తో భేటీ అయిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని విక్రమ్ సోలార్ లిమిటెడ్(బీఎస్‌ఎల్) పవర్ హైవ్ స్టోరేజ్ విస్తరణతో పాటు ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్తు హబ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## కులం పేరిట రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ యత్నం

వర్ల రామయ్య విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. "వైకాపా హయాంలో అమర్‌నాథ్‌గౌడ్ అనే బీసీ బాలుడిని ఆ పార్టీ నాయకులు పెట్రోలు పోసి తగలబెట్టి చంపారు. అప్పుడు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయినా బాలుడి కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదు. పులివెందులలో దళిత మహిళ నాగమ్మను హత్యాచారం చేస్తే బాధితురాలి ఇంటికి వెళ్లలేదు. సాయికృష్ణ అదృశ్యం ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించింది. కృష్ణలంక సీఐని సస్పెండ్ చేసింది. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఇప్పటికే బాధ్యులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశాం" అని వర్ల రామయ్య వివరించారు.

## బీసీల హక్కుల సాధనకు సహకరించండి

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కీలక హామీలైన చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, బీసీ రక్షణ చట్టం అమలు, కులాల వారీగా బీసీల జనాభా గణన, తదితర వాటి సాధన కోసం కృషి చేస్తున్నామని చంద్రబాబుకు ఆమె వివరించారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల అమలుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు ఉపకోటా ఉండేలా కేంద్రంతో మాట్లాడాలని విన్నవించారు. వీటికి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

## నాసిరకం మందుల చలామణిపై ఉక్కుపాదం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ సురేష్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిలుస్తుంది



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 20)**

శనివారం కనిగిరి మండలం లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రము నందు అంగన్వాడీ పిలుస్తుంది ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి అధ్యక్షతన జరిగింది. తల్లిదండ్రులను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ మూడు సంవత్సరములు నిండిన చిన్నారులను అంగన్వాడీకి పంపాలని వారికి శిక్షణ పొందిన టీచర్లు ప్రీ-స్కూల్ కిట్లతో అక్షరాలను బొమ్మల రూపంలో నాణ్యమైన విద్యా బోధన, ఆట వస్తువులతో రకరకాల క్రీడలు, నీతి కథలు, పౌష్టికాహారం మరియు ఆరోగ్య సేవలను అందిస్తూ చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, రండి, అంగన్వాడీ పిలుస్తోంది! చిరునవ్వుల చిన్నారుల ఆనందం- అంగన్వాడీలో అక్షరాల పునాది! అని అవగాహన కలిగించిరి. ఆరోగ్య సిబ్బంది పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్యం పై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలియజేసిరి. అనంతరం గ్రామంలో అంగన్వాడీ పిలుస్తుంది అవగాహన ర్యాలీని నిర్వహించిరి. తదుపరి గృహములను సందర్శించి తల్లిదండ్రులతో ప్రీ -స్కూల్ గురించి తెలియజేసిరి. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సి హెచ్ ఓ షేక్. నాగుల్ మీరా, ఎంపీహెచ్ఏలు భాస్కర్, శ్రీనివాస్ ఆశా వర్కర్లు నాగమణి ,కొండమ్మ అంగన్వాడీ కార్యకర్త సరస్వతి హెల్పర్ భాగ్యలక్ష్మి గ్రామంలో తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## 20 రోజుల్లో ట్రిపుల్ ఐటికి భూమిపూజ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 20)**

ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన 5 హామీలను పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో ఒకటైన ట్రిపుల్ ఐటిని కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద నిర్మించేందుకు 20 రోజుల్లో భూమి పూజ చేయనున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం హనుమంతునిపాడు మండలం, సీతారాంపురం (తురకలపల్లి) లో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి హాజరయ్యారు.






ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంబంధిత మంత్రుల వీడియో ప్రసంగం ముగిసిన తర్వాత ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడారు. కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటి నిర్మాణానికి జులై 10, 11 తేదీల్లో భూమి పూజ జరిగే అవకాశం ఉందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వ పెద్దల నుండి అనుమతులు వస్తున్నాయన్నారు. ట్రిపుల్ ఐటి నిర్మాణానికి భూమి పూజ జరుగుతుందని, ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లదే అన్నారు. గత పాలకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పట్లో శంకుస్థాపన చేసిన ట్రిపుల్ ఐటి నిర్మాణం గురించి వైసీపీ పాలకులు పట్టించుకోలేదన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలతో పాటు వాణిజ్య పంటలకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. పొగాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేజీ రూ.200 కు కొనుగోలు చేయాలన ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారన్నారు. కనిగిరి-వేములపాడు రోడ్డు ప్రయాణం గత పాలనలో ప్రయాణీకులకు నరకం చూపించిందని, 90 శాతం మేర రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తవుతుందన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతం అభివృద్ధి చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గత ఎన్నికల ప్రచారంలో 5 హామీలు ఇచ్చానని, వాటిని పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కనిగిరి నుండి గుంటూరు, హైదరాబాద్ లకు రైలు ప్రయాణం సాగనుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు ఎరువులు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఏ జైలాబ్దిన్, మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కీలం ఇంద్రభూపాల్‌రెడ్డి, బొల్లా నరసింహారావు, ఏఎంసి ఛైర్మన్ రమా శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ కుందురు నారాయణరెడ్డి, పీసీపల్లి సొసైటీ డైరక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి, టిడిపి నాయకులు షరీఫ్, అచ్చాల రవి, కందుల వెంకట సుబ్బారెడ్డి, బూచి కోటిరెడ్డి, కొండపరెడ్డి నారాయణరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కే శేషయ్య, మురహరి నరసయ్య, ఆరు మండలాల ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్, డిఎల్‌డిఓ కె శ్రీనివాసరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్, డిఎల్‌డిఓ కె శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం పురపాలకసంఘం కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రేధర్, డిఎల్‌డిఓ కె శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ఆదివారం నిర్వహించబోయే ప్రధాన యోగా దినోత్సవ వేడుకలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆదివారం పామూరు రోడ్డులోని అమరావతి గ్రౌండ్ నందు ఉదయం 5 గంటల నుండి ప్రారంభిస్తారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉదయం 6.00 గంటలకు యోగా పై సందేశం ఇస్తారని తెలిపారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల మన ఆలోచనలపై మనకు నియంత్రణ లభిస్తుందని, మానసిక ఒత్తిడి దూరమై అంతర్గత శక్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకుని, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కనిగిరి పట్టణంలోని విద్యాశాఖ, వాకర్స్ అసోసియేషన్, మర్చంట్ వర్కర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల


షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
21.06.26 ఆదివారం





# శాఖలు రావాలి.. పాలన పరుగులీదాలి

## మార్కాపురం జిల్లా కేంద్రంలో పలు శాఖల్లో అధికారుల కొరత




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 20)

అనేక పోరాటాల తర్వాత మార్కాపురం జిల్లాగా గత ఏడాది డిసెంబరు 31వ తేదీన ఆవిర్భవించింది. ఈ ఏడాది జనవరి నుంచి మార్కాపురం జిల్లా కేంద్రంగా పరిపాలన సాగుతోంది. అయితే 80 శాతం పరిపాలన అంతా నేటికీ ప్రకాశం జిల్లా నుంచే నడుస్తోంది. దీనివల్ల స్థానికంగా సమస్యలు వేగంగా పరిష్కారం కావడంలేదు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత సీఎం చంద్రబాబు దృష్టికి పాలన తీరు తెన్నులు, సమస్యలను తీసుకెళ్లగా వసతుల కల్పనకు చర్యలు వేగవంతం చేయించారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థితిగతుల పై షణ్ముఖ వెలుగు ప్రత్యేక కథనం.

**ఇంకా రావాల్సినవి 50 శాఖలు...**

మార్కాపురం జిల్లాగానే ఉన్నా అంతా ప్రకాశం జిల్లా నుంచి జరుగుతుండటంతో పాటు సుమారు 60 కీలకమైన ప్రభుత్వ శాఖలు పూర్తి స్థాయిలో ప్రారంభించకపోవడంతో పరిపాలన పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ప్రజలు సైతం నేటికీ ఒంగోలుకు వెళ్తున్నారు.

**జిల్లా ఎస్పీ పోస్టు ఖాళీ...**

జిల్లా ఏర్పడిన తర్వాత ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఇన్‌ఛార్జిగా మార్కాపురానికి వ్యవహరిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పాలన అంతా డీఎస్పీ నాగరాజు పర్యవేక్షణలో జరుగుతోంది. జిల్లా పోలీసు యంత్రాంగం అంతా నేటికీ ప్రకాశం జిల్లా కిందనే ఉన్నారు. జిల్లా ఎస్పీని కేటాయించకపోయినా కనీసం ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించి పాలన గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇన్ఛార్జి అధికారులే దిక్కు...**

జిల్లా కలెక్టర్, జేసీలు మినహా ఇతర కీలకమైన అన్ని ప్రభుత్వ శాఖలకు దాదాపుగా ఇన్‌ఛార్జిలే పరిపాలన సాగిస్తున్నారు. కొన్ని శాఖలకు డివిజన్ స్థాయి అధికారులే ఉన్నారు. కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయాలు తాత్కాలికంగా సిద్ధం అయ్యాయి. 90 శాతానికి పైగా శాఖలకు ఇన్ఛార్జి అధికారులే ఉన్నారు. నేటికీ ఒంగోలు నుంచే పరిపాలన కొనసాగిస్తున్నారు. మార్కాపురం జిల్లాలోని 21 మండలాల స్వర్ణ గ్రామ పంచాయతీలలో అధికారుల కొరత ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కూడా అందుబాటులోకి రాలేదు. జిల్లా ఏర్పడినా, స్థానికంగా లేక పోవడంతో ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. సీఎం ఆదేశాల మేరకు మౌలిక వసతుల కల్పనకు వడివడిగా చర్యలు తీసుకోవాలని, సేవలు మరింత చేరువ చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు...!



## 6 సెంటర్లు... 1821 మంది అభ్యర్థులు నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

### కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 20)

ఈ నెల 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. పరీక్షలు జరిగే ఒంగోలు నగరంలోని 6 సెంటర్లను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఒంగోలులోని నవోదయ, కేంద్రీయ విద్యాలయం, (తరువాయి 4లో...)

## సీసీ కెమెరాలు పెట్టి చెత్త వేసే వారి పై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

### స్వచ్ఛ కార్పొరేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల హెచ్చరిక

### చీపురు పట్టి రోడ్డు ఊడ్చిన దామచర్ల




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 20)

స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగంగా ఒంగోలు నగరంలో చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు చీపురు పట్టుకొని రోడ్డు ఊడ్చారు. (తరువాయి 4లో...)




## అన్నదాత సుఖీభవ నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జూన్ 20)

ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద ఇస్తున్న నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నగదు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి చూపాలన్నారు. రైతులు నాణ్యమైన పంటలను పండిస్తే మంచి ధరలు వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి పొగాకు, ఉల్లి, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. ఈ పథకం కింద నియోజకవర్గంలో 32 వేల 965 మంది రైతులకు 22 కోట్ల 27 లక్షల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలకు ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందన్నారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని క్యాన్సర్ షుగర్ కిడ్నీ సమస్యలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన నూతన ఎరువులు పంపిణీ అమలు



## ప్రమాదకరంగా మారిన అరఫత్ నగర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదం జరగక ముందే స్పందించండి!

### వీధి దీపాలు కూడా వెలగక తీవ్రఇబ్బందులు

(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 20)



కంభం మండలంలోని అరఫత్ నగర్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉంది. ట్రాన్స్‌ఫార్మర్‌ను మోస్తున్న సిమెంట్ నిర్మాణం పూర్తిగా పగుళ్లు ఏర్పడి కూలిపోయే పరిస్థితికి చేరుకుంది. ఎప్పుడు ఏ క్షణంలోనైనా ట్రాన్స్‌ఫార్మర్ కిందపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నివాస గృహాలు ఉండటంతో పాటు ప్రజలు తరచూ సంచరించే ప్రాంతం కావడంతో ప్రమాదం సంభవిస్తే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం నిర్మాణం బలహీనంగా మారి పెద్దపెద్ద పగుళ్లు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తుగా చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు (తరువాయి 4లో...)



## రైతు ముఖంలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 20)

రైతు ముఖంలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శనివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, కలికివాయ (తరువాయి 4లో...)

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)

రైతులకు ప్రతిస్థాయిలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ' అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ' పథకంలో భాగంగా 2026 - 27 సంవత్సరంలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా శనివారం గుడ్లూరులో నిర్వహించిన కందుకూరు నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ పథకంలోని



## రైతులకు ప్రతి స్థాయిలోనూ ప్రభుత్వం

### ఆర్థికంగా అండగా నిలుస్తుంది జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

లబ్ధిదారులను ఉద్దేశించి పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగాలను రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం వీరిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా 187208 రైతు కుటుంబాలకు రూ.125.65 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేసిందన్నారు. కందుకూరు నియోజకవర్గానికి రూ.21.27 కోట్ల ఆర్థిక ప్రయోజనం లభిస్తున్నట్లు చెప్పారు. సాగులో మరింత ఆదాయం పొందేందుకు రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెళకువలు పెంచుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ దిశగానే ' రైతన్నా మీకోసం ' కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా (తరువాయి 4లో...)

# 6 సెంటర్లు... 1821 మంది అభ్యర్థులు

## నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు





దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డిఆర్ఆర్ఎం పాఠశాల, పివిఆర్ బాలుర పాఠశాలలను ఈ పరీక్షకు ఎంపిక చేశారు. వీటితో పాటు ప్రశ్న పత్రాలను భద్రపరిచే కర్నూలు రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంకులోని లాకర్ సదుపాయాన్ని కూడా వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ 6 కేంద్రాలలో ఆదివారం జరిగే పరీక్షకు 1821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఎన్టిఏ ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు ఆయా కేంద్రాల్లో అవసరమైన పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరం, అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ



ద్వారా రవాణా సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించామన్నారు. మొత్తం ఆరు కేంద్రాలను రెండు జోన్లుగా విభజించి, మరింత భద్రత పర్యవేక్షణ కోసం ప్రతి జోనుకు అదనంగా ఇన్స్‌పెక్టర్‌ను కూడా కేటాయించామన్నారు. ఒంగోలుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండు, రైల్వే స్టేషన్లలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట డిఆర్ఓ మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, పరీక్షల కోఆర్డినేటర్ అయిన కేంద్రీయ విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

# సీసీ కెమెరాలు పెట్టి చెత్త వేసే వారి పై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం




స్వచ్ఛ ఒంగోలులో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇల్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు కొత్తపట్నం బస్టాండ్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొంతమంది రోడ్లపై చెత్తను డంప్ చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. అలాంటి వారిని గుర్తించేందుకు నగర ప్రధాన విధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలి, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది కాలువల్లో చెత్త వేయడం, రోడ్లపై డంపు చేయడం వంటి వాటికి పాల్పడుతున్నారని, అలాంటి వారిని గుర్తించి క్రిమినల్ యాక్షన్ తీసుకునేందుకు కూడా వెనుకాడబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇల్లు ఎలా శుభ్రంగా ఉంచుకుంటారు వారు ఉండే బజార్లు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని దామచర్ల సూచించారు. పరిసరాల పరిశుభ్రతలో మెప్మా గ్రూపు సభ్యులు మరింత భాగస్వామ్యం కావాలని దామచర్ల జనార్దన్ రావు కోరారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేస్తున్నారని, అందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎంఈ ఏసయ్య, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బండారు మదన్, నాయకులు రాజ్ విమల్, దాచర్ల రమణయ్య, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, అంబూరి శీను, ముత్తన్న శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముఖంలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రకాశం జిల్లాలో మొదటి విడతగా 1,87,208 రైతు కుటుంబాల ఖాతాలలో మొత్తం రూ.125.65 కోట్ల రూపాయలు జమ అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయి వేదిక నుంచి బటన్ నొక్కి నిధులను విడుదల చేసిన తరుణంలో, కలికివాయ గ్రామంలో స్థానిక రైతులతో కలిసి మంత్రి ఈ సంబరాల్లో పాలుపంచుకున్నారు. రైతులకు పథకం ద్వారా అందిన సాయం తాలూకా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి కష్టాలు రాకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా ప్రతి రైతు ఖాతాలో రూ.7,000 (రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5,000 + పీఎం కిసాన్ వాటా రూ.2,000) జమ చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులందరికీ న్యాయం చేసేవిధంగా సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్క అర్హుడైన రైతు కూడా నష్టపోకూడదని, ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పనిచేస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో మా ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తే, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచింది. ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన విధంగానే, నేడు మొదటి విడత కింద నిధులను విడుదల చేశామన్నారు. ప్రకాశం జిల్లాలోని ప్రతి రైతుకూ సాగు నీరు, నాణ్యమైన ఎరువులు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్ద మొత్తంలో అమలు చేస్తున్న ప్రభుత్వం మనదేనని ఆయన తెలిపారు. దీపం 2.0 కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో 13 వేల రూపాయలు చొప్పున నగదు జమజేస్తున్నట్లు మంత్రి చెప్పారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఇది ఒక చరిత్ర అని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని కానీ మన ప్రభుత్వంలో స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగస్తులకు ప్రమోషన్ ఇవ్వడానికి, రావాల్సిన ఇంక్రిమెంట్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలను పరిష్కరించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఉపసంఘం క్రమం తప్పకుండా భేటీ అవుతూ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఉన్నట్లు చెప్పారు. మన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకి సంక్షేమ, అబివృద్ధి పథకాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందనీ మంత్రి తెలిపారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ నిధులు లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతాయన్నారు. ఈ నగదు పెట్టుబడికి రైతులకు బాగా ఉపయోగపడతాయన్నారు. ఈ గ్రామంలో రీ సర్వే లో సమస్యలున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఈ గ్రామం మొత్తం మళ్ళీ రీ సర్వే చేపించి ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు.

### కలికివాయ రైతులలో హర్షాతిరేకాలు

ప్రభుత్వం అందించిన ఈ సకాలపు సాయం పట్ల కలికివాయ, సింగరాయకొండ మండల రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన అరఫత్ నగర్ ట్రాన్స్‌ఫార్మర్

### ప్రమాదం జరగక ముందే స్పందించండి!



బలమైన కొత్త బేస్ నిర్మించాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ప్రమాదం జరిగాక చర్యలు కాదు...ప్రమాదం జరగక ముందే నివారణే ప్రజల ప్రాణాలకు రక్షణ అని అరఫత్ నగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అరఫత్ నగర్‌లో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగక రాత్రి పూట తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, నిత్యం పాములు సంచరించే ప్రదేశాలు కాబట్టి రాత్రిపూట చిన్నపిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ప్రతి స్థాయిలోనూ ప్రభుత్వం



ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వ్యవసాయ అవసరాల కోసమే వినియోగించుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ డి హిమవంశీ మాట్లాడుతూ వినూత్న సాంకేతిక విధానాలను అవలంబించడం ద్వారా మరింత ఆదాయం పొందేలా దృష్టి సారించాలని రైతులకు సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుంటూ పంట మార్పిడి విధానాలను అవలంబించాలని చెప్పారు. లబ్ధిదారులైన రైతులకు ఈ పథకం కింద అందిన ఆర్థిక సహాయ మెగా బ్యాంకు చెక్కును ఈ కార్యక్రమంలో ప్రదానం చేశారు. మేకపోతు రాఘవులు అనే రైతుకు 30 రకాల ధాన్యాలతో కూడిన ప్రత్యేక కిట్టును కూడా కలెక్టర్, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, ఇతర అధికారులు, కందుకూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు శ్రావణి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి రత్నకుమారి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం సుభాషిణి, మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సుజన్ కుమార్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, పలువురు స్థానిక అధికారులు పాల్గొన్నారు.




# అన్నదాత సుఖీభవ నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి









విధానం తీసుకొచ్చిందన్నారు. తొలుత కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ ఇన్చార్జి అధికారి బాలాజీ నాయక్, ఉద్యానవనశాఖ అధికారి రమేష్, మైక్రో ఇరిగేషన్ పిడి జెన్నెమ్మ, తాహసిల్దార్ కిషోర్ కుమార్, మార్కాపురం, పొదిలి ఏఎంసి చైర్మన్‌లు మాలపాటి వెంకటరెడ్డి, డాక్టర్ సయ్యద్ ఇమాంసా, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికే సుఖదేవ్(బూన్), మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెలిగొండ దేవస్థాన అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వినుకొండను సాధిద్దాం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 20)

స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, స్వర్ణాంధ్ర సాధించాలంటే, స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర సాధించాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల హిందూ స్మశాన వాటిక పక్కన ఉన్న వర్మి కంపోస్ట్ యార్డ్ వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టగా చీఫ్ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన స్వయంగా మొక్కలు నాటి, పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను పేరపెట్టి ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసారన్నారు. చెత్త మీద పన్ను విధించిన చెత్త ప్రభుత్వంగా వైసిపి చరిత్రలోకి ఎక్కిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్తను క్లీన్ చేయడానికి శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేసే ప్రక్రియను చేపట్టిందన్నారు. తడి పొడి చెత్తను వేరుగా వర్మీ కంపోస్ట్, విద్యుత్తు ఉత్పత్తితో సంపదను సృష్టిస్తుందన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తయారు చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ క్లీన్ చీఫ్ కార్యక్రమాన్ని వినకుండా మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో చక్కగా జరుగుతుందని, ప్రతి బజారు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకంతో భూమి నీరు కలుషితమై ప్రజారాజ్యం దెబ్బతింటుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## ముండ్లమూరివారి పాలెంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 20)

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి శిరీష ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి సుజాత మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించి ప్రజల్లో పారిశుధ్యం పై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజలు తమ వద్ద ఉన్న చెత్తను స్వచ్ఛ రథానికి ఇచ్చి అదే ధరకు నిత్యవసర సరుకులు పొందవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రజలకు ప్రత్యక్ష లాభం కలుగుతుందని, గ్రామాల బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ బాబు, పశువైద్యాధికారి కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతలపాడులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం

### పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

### స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూన్ 20)



నియోజకవర్గంలోని నూతలపాడు గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామస్తులు ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు ఎదురేగి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. తొలుత ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం





పలికారు. అనంతరం అంకమ్మతల్లి దేవాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలను తొలగించి వీధులను శుభ్రం చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో పలు రకాల పండ్ల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మరియు పంచాయతీ నిధుల ద్వారా రూ.1.83 కోట్ల వ్యయంతో 3.6 కిలోమీటర్ల మేర 62 చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

రూ.35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆయుర్వేద ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మరో రూ.37 లక్షలతో నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ సెంటర్ భవనం పనులు తుదిదశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో విద్యుత్ పనులు చేపట్టగా, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.10 లక్షలతో ఫిల్టర్ బెడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల ఆసుపత్రి వద్ద రూ.5 లక్షల వ్యయంతో రెండు మరుగుదొడ్లు, అంగన్‌వాడీ కేంద్రానికి రూ.50 వేలతో ఒక మరుగుదొడ్డి నిర్మించినట్లు వెల్లడించారు. సాగర్ కాలువ ఆధునికీకరణ, పునరుద్ధరణ పనులను రూ.10 లక్షల వ్యయంతో చేపట్టగా, చింతకుంటపాలెం వంతెన సమీపం నుంచి నూతలపాడు ఆంజనేయస్వామి విగ్రహం వరకు ఈ పనులు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందని, ధూపదీప నైవేద్య పథకం (డీడీఎన్ఎస్) ద్వారా అంకమ్మతల్లి దేవాలయానికి నెలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందుతున్నట్లు చెప్పారు. పంచాయతీ నిధులతో రూ.4.80 లక్షల వ్యయంతో గ్రామంలోని బావి వద్ద ఫెన్సింగ్, కల్వర్టు నిర్మాణం చేపట్టగా, మొంథా తుఫాన్ కారణంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపునకు రూ.4 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా గ్రామానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.25,41,288 ఆర్థిక సాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన చీఫ్ విప్ జీవి







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 20)

పట్టణంలోని 16వ వార్డు నిమ్మల బావి బజార్ అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో హాజరు పట్టిక, ఆహార పంపిణీ, మెనూ పట్టికను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా కొద్దిసేపు గడిపిన ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును ప్రసాదించే కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భవతులకు ఎన్డీఏ ప్రభుత్వం బాల సంజీవి, బాలామృతం పేరుతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. వ్యవహారం ద్వారా పిల్లలు, తల్లులు, గర్భవతులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. సమాజానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించేందుకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తుందని, ఈ ఆహారంతో పిల్లల మేధాశక్తి పెరిగి, శరీర దృఢత్వం అందుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పిల్లలు, తల్లులు, బాలింతలు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవకు గుర్తుగా గౌరవ డాక్టరేట్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 20)

తమిళనాడు రాష్ట్రం పర్యాటక కేంద్రమైన ఊటీ నగరంలో జిమ్ పార్క్ హోటల్ ఊటి శద్దన్ రోడ్ నీలగిరిష్‌లో గౌరవ అతిధులు ప్రెసిడెంట్ డాక్టర్ కిమ్, డాక్టర్ ఏ గోపికృష్ణ, రిజిస్ట్రార్ యస్ఏవైయు, యుఎన్ఐపిసి, చీఫ్ జస్టిస్ డాక్టర్ ఏ ప్రభు రాజేంద్రన్ చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యుఎన్ఐపిసి, సందీప్ ఐపీఎస్ కస్టమ్స్ ఆఫీసర్ తమిళనాడు, ప్రొ డాక్టర్ ఎస్ చల్లదురై ఫార్మర్ శానిటర్ భారతీయార్ యూనివర్సిటీ కోయంబత్తూర్, ప్రొ డాక్టర్ ఎస్ బాలమురుగన్ ,హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ కోయంబత్తూర్ డాక్టర్ ఎం ఖాదరవలి, నేషనల్ ప్రెసిడెంట్ నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ హెచ్ఈఏఎంబి డాక్టర్ ఆర్ సురేష్ బాబు, డాక్టర్ యు.ఎన్.ఐ.పి.సి కోఆర్డినేటర్ చేతుల మీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు డాక్టరేట్ అందుకున్నారు. అనంతరం బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు మాట్లాడుతూ చిన్నప్పటినుండి సామాజికంగా సేవ చేయాలనే తపన నాలో ఎంతో ఎక్కువ ఉండేదన్నారు అంతే ఉత్సాహంతో సేవా కార్యక్రమాల్ని ముందుకు సాగిస్తున్నానన్నారు. చాలా ఇష్టమైనటువంటిది గర్వంగా నేను చేసే పని అనాథ శవాలకి అంత్యక్రియలు నిర్వహించడం పేదల కోసం మిగులు భోజనం ఏర్పాటు చేయడం ప్రతి మనిషి కూడా గర్వంగా ఉండాలని ఆపదలో ఉన్న సమయంలో నేనున్నాను నేను సైతం అంటూ అవ్వ తాతలకి తల్లిదండ్రులు చనిపోయిన బిడ్డలకి ఏదో ఒక రకంగా దాతల సహాయంతో వారికి సహాయపడుతూ ప్రతి సోమవారం గిద్దలూరులో కాశినాయన దగ్గర ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం వాటితో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందున నాకు రాజధాని అమరావతి తుళ్లూరు వడ్డమాను కు చెందిన ఆకృతి ఎస్ ఎస్ ఎఫ్ చైర్మన్ కటారి రమాదేవి జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు మీకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నారని ఫోన్ ద్వారా తెలపగా చాలా ఆనందమేసింది ఆమెకి హృదయపూర్వకంగా అలాగే యూనివర్సిటీ వారికి కూడా మా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నామని అవార్డ్ గ్రహీత బి యస్ నారాయణరెడ్డి తెలిపారు ఈ డాక్టరేట్ మా గురుదేవులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక గురువు రవి శంకర్ గురూజీకి మా తల్లిదండ్రులకు నాకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న గౌరవ పెద్దలకు అన్న తమ్ముల్లకు మా బిడ్డలకి తోటి ఏఓఎల్ టీచర్స్ కి అంకితమిస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.



## కళ్ళ శస్త్ర చికిత్సలు చేసుకున్న 82 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 20)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గతంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని బాలికల ఉన్నత పాఠశాలలో గుంటూరు పెదకాకాని శంకర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 82 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వారికి అవసరమైన కళ్లద్దాలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక విశ్వనాధపురంలోని ఫైనాన్స్ కార్యాలయం వద్ద 82 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. కార్యక్రమంలో శంకర కంటి హాస్పిటల్ వైద్యులు, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ మీగడ ఈశ్వర్‌రెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో ఘనంగా నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)
ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు శనివారం ఒంగోలు నియోజకవర్గంలోని తెలుగు మహిళలు ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమైన నారా భువనేశ్వరి గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు వర్ధిల్లాలని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను సేవా కార్యక్రమాల రూపంలో ముందుకు తీసుకెళ్తున్న నారా భువనేశ్వరి గారు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తదాన సేవలు, విపత్తు సహాయక చర్యలతో వేలాది మందికి అండగా నిలుస్తున్నారు అన్ని తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి మరింత సేవ చేయాలని తెలుగు మహిళలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ల వెంకటరత్నం, రావుల పద్మజ, టి.అనంతమ్మ, ఈవీఎస్ లక్ష్మి, సుజాత, నాలం నరసమ్మ, అజీమున్నిషా, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 20)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కనిగిరి పట్టణంలోని దొరువు ప్రాంతంలో చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొల్లా అవినీతి దాహానికి హద్దుల్లేవు
# 70 ఏళ్ళు వచ్చినా భూ దోపిడీ

### తెలంగాణ భూకుంభకోణంలో బొల్లా జైలుకే
### విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు






(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 20)
మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వేల కోట్ల రూపాయల భూదోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో ఆరోపించారు. శనివారం వినుకొండలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గండిపేటలో రూ.1500 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు పెద్ద కుట్ర పన్నారని విమర్శించారు. తప్పు చేసి దొరికిపోయిన తర్వాత తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా తన బంధువు పేరుతో నకిలీ ప్రభుత్వ ఉత్తర్వు సృష్టించి, ఉన్నతాధికారుల సంతకాలు, ప్రభుత్వ రికార్డులను నకిలీ చేయడానికి రూ.12 కోట్లు ఖర్చు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ అక్రమాలను తహసీల్దార్ బయటపెట్టడంతో మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. గండిపేట భూ వ్యవహారంలో తప్పు చేయకపోతే బొల్లా బ్రహ్మనాయుడు కాంచీపురానికి ఎందుకు పారిపోయారని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. బలమైన ఆధారాలు ఉండబట్టే న్యాయస్థానం ఆయనను జైలుకు పంపిందని పేర్కొన్నారు. ప్రస్తుతం వచ్చినది కేవలం బెయిల్ మాత్రమేనని, కేసు విచారణ పూర్తికాకముందే తాను నిర్దోషినని చెప్పుకోవడం సరికాదన్నారు. నిజంగా తప్పు చేయకపోతే న్యాయస్థానాలపై, దర్యాప్తు సంస్థలపై నమ్మకం ఉంచి చట్టపరంగా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని, బహిరంగ చర్చల పేరుతో సవాళ్లు విసరడం, రాజకీయ నాటకాలు ఆడటం మానుకోవాలని సూచించారు. తప్పు చేసి జైలుకు వెళ్లి, బయటకు వచ్చాక సిగ్గులేకుండా ఊరేగింపులు నిర్వహించడం బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడికి తగదన్నారు. ఈ కేసులో బాధిత రైతులు స్వయంగా ఫిర్యాదులు చేయడంతోనే పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకున్నారని, ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని జీవీ స్పష్టం చేశారు. తప్పు చేసినప్పుడు చట్టం తన పని తాను చేసుకుంటుందని, దానికి వయసుతో సంబంధం లేదన్నారు. ఎకరానికి రూ.4 కోట్ల చొప్పున భూములు కొనుగోలు చేసి, వాటిని ఎకరానికి రూ.60 కోట్లకు విక్రయించి భారీ లాభాలు పొందాలని చూసిన దురాశ బొల్లా బ్రహ్మనాయుడిదేనని ఆరోపించారు. దురాశ దుఃఖానికి చేటని, 70 ఏళ్ల వయసులో కూడా ఇంత అవినీతి దాహం ఎందుకని ప్రశ్నించారు. ఎంతమందిని బెదిరించి, భూములు దోచుకున్నారో ప్రజలకు తెలుసని అన్నారు. విలువలు, విశ్వసనీయత గురించి బొల్లా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. “నీ దోపిడీకి హద్దులు లేవా?“ అని ప్రశ్నించారు. తన పై, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పై, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పై బొల్లా బ్రహ్మనాయుడు చేసిన విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బొల్లా చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, రాజకీయంగా బురదజల్లే ప్రయత్నమేనని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో వినుకొండను ఎలా దోచుకున్నారో ప్రజలు చూశారని, అందుకే గత ఎన్నికల్లో ఆయనను ఘోరంగా ఓడించారని గుర్తుచేశారు. ప్రజల తీర్పు వచ్చిన తర్వాత కూడా మారకుండా వినుకొండ ప్రశాంతతను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే ప్రజలే మరోసారి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బొల్లా బ్రహ్మనాయుడు నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. గండిపేట భూముల వ్యవహారంలో బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ తదితరుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని జీవీ ఆంజనేయులు తెలిపారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి వారిని ఎలా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. జగన్‌కు నిజంగా సిగ్గు ఉంటే బొల్లా బ్రహ్మనాయుడిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు తనను నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. గ్రామాల్లో తెరబొమ్మల ద్వారా సినిమాలు ప్రదర్శించిన రోజుల నుంచి పాల వ్యాపారం వరకు బొల్లా బ్రహ్మనాయుడు ఎవరెవరిని, ఏ విధంగా మోసం చేశారో వినుకొండ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ప్రస్తుతం నీతులు, విలువల గురించి మాట్లాడుతున్న బొల్లా బ్రహ్మనాయుడు ముందుగా ప్రజలకు క్షమాపణలు చెప్పి, తాను చేసిన తప్పులను ఒప్పుకోవాలని సూచించారు. భూకబ్జాలు, అక్రమాలు, మోసాలు చేయడం బొల్లా బ్రహ్మనాయుడికి వెన్నతో పెట్టిన విద్యలా మారిందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ కూడా పాల్గొన్నారు.

# ఘనంగా దివి శివరాం 76వ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)
కందుకూరు నియోజకవర్గానికి అభివృద్ధి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి, కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే తన కష్టంగా భావించి అండగా నిలబడటం మాత్రమే తెలిసిన గొప్ప నాయకులు, కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలకు అండగా నిలుస్తూ క్యాడర్‌కు ధైర్యాన్ని నింపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం 76వ జన్మదినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. శివరాం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివి కుటుంబం అభిమానులు అన్న క్యాంటీన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం అన్న క్యాంటీన్ నందు పేదలకు మూడు పూటల ఉచితంగా అన్న సేవతో పాటు స్వీట్లు పంపిణీ చేసినట్లు మోషే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, ఏఎంసి మాజీ చైర్మన్ తలపనేని వెంకటేశ్వర్లు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, కందుకూరు మండల మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, కందుకూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ప్రకాశం జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాజీ, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీనివాసరావు (మహర్షి శ్రీను), మాజీ కౌన్సిలర్ బెల్లం రామ్ లాల్ , ఏఎంసి డైరెక్టర్ కొత్తూరి సుధాకర్, శివాలయం మాజీ చైర్మన్ చీతిరాల గోపాల్, ఉలవపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్, దివి మాధవరావు, రెడ్డిమాసు నరశింగరావు, పబ్బిశెట్టి రాజా, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి బత్తిన వెంకన్న, నల్లమోతు శ్రీహరి, పిన్నంరాజు ప్రభాకర్, రాళ్లపాడు ప్రాజెక్టు పరిరక్షణ సమితి అధ్యక్షులు కాకుమాను మాధవరావు , ముప్పాళ్ళ శ్రీనివాసరావు, చేకూరి కృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు, జడ భాస్కర్‌రావు, సుధాకర్, షేక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.










## తోకపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన జలధార-జల హారతి






(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 20)
మండలంలోని తోకపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన జల ధార - జల హారతి కార్యక్రమం శనివారం ఉపాధి హామీ ఏపీవో సాంబశివయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకపల్లె చెరువులో జల ద్వారా జల హారతి కార్యక్రమం లో భాగంగా చెరువులో పూడికతీత పనులను నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జాన్ సుందరం పాల్గొని జలధార జల హారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండలంలోని దాదాపుగా 18 చెరువుల్లో జలధార జల హారతి కార్యక్రమం లో భాగంగా పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.దీనిలో భాగంగానే వర్షం పడిన నీటిని చెరువులోకి వచ్చే విధంగా చేయడమే జల హారతి కార్యక్రమం ని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంపుదల. వ్యవసాయ బోరుబావులు త్రాగునీటి బోరుబావులు నీరు అందించడమే లక్ష్యమన్నారు. దాదాపుగా 16 పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయని గ్రౌండ్ వాటర్ లెవెల్‌ని లెక్కించడం జరిగిందన్నారు. ఈ పనులను త్వరతగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జలధార, జలహారతి కార్యక్రమం ఉపాధి హామీ, స్వచ్ఛంద సంస్థ, ఇరిగేషన్ గ్రామస్తుల సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బూత్ 40 కో-కన్వీనర్ షేక్ ఖాజావలి

ప్రతి ఓటరు మీపేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 20)
మార్కాపురం-గిద్దలూరు నియోజకవర్గం జిల్లా కంభం మండలం కందులాపురం రోడ్డు పరిధిలోని అరఫత్ నగర్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో 40వ బూత్ కో-కన్వీనర్ షేక్ ఖాజావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఆర్వో దాదాపీర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు మరియు చేర్పుల ప్రక్రియను చేపట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, బూత్ స్థాయి ప్రతినిధులు, దేవరాజు (కట్టుబడి) పాల్గొని తమ సహకారాన్ని అందించారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే తప్పుడు కేసులు పెడుతున్నారు
## కారుమూరి సునీల్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)
రాజకీయ ప్రేరేపిత అక్రమ కేసులో అరెస్ట్ అయి, ప్రస్తుతం హైదరాబాదులోని చంచలగూడ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి సునీల్ కుమార్‌ని శనివారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ ఆరోగ్యం, జైల్లో ఉన్న పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అనంతరం చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ శ్రేణులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, చట్టపరంగానే న్యాయపోరాటం చేసి నిజాలను నిరూపిస్తామని చెప్పారు. కారుమూరి సునీల్ కుమార్ త్వరలోనే క్లీన్ చిట్‌తో, గౌరవప్రదంగా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ.58 లక్షలతో నూతన సిసి రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 20)**
గిద్దలూరు పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు గిద్దలూరు నియోజకవర్గం పట్టణంలోని మార్కెట్ యార్డ్ పరిధిలోని సంజీవరెడ్డి నగర్‌లో 58 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి నగర్ 1వ లైన్‌లో రూ.20 లక్షలు, 2వ లైన్‌లో రూ.16.67 లక్షలు, 3వ లైన్‌లో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాలనీలో రోడ్లు, కాలువలు పరిశీలించి అక్కడ తీసుకోవలసిన చర్యలు గురించి మున్సిపల్ కమిషనర్ సూచించారు. రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గిద్దలూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాలకొండయ్య










**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 20)**
పిట్టువారిపాలెం ఎస్సీ అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య సందర్శించారు. కేంద్రంలో అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలకు తయారుచేసిన ఆహారాన్ని రుచి చూశారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు. ఈ సందర్భంగా బాలామృతం, పాలు, గుడ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కేంద్రంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేస్తూ, తాగునీటి సౌకర్యం కోసం ఉన్న బోరు పంపును మార్చేందుకు మంజూరు చేశారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అంగన్వాడీ కేంద్రాల పనితీరును సక్రమంగా నిర్వహిస్తున్న సిడిపిఓ ఝాన్సీని ఎమ్మెల్యే కొండయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# కాపు సాయి కృష్ణ కుటుంబ సభ్యులకేనా ముఖ్యమంత్రి పరామర్శ?

**క్రాంతి మాదిగ కుటుంబ సభ్యుల పట్ల చంద్రబాబు కులవివక్ష**
**లక్ష్మీ నాయుడు కమ్మ ని హత్య పై రంకెలు వేసిన కాపు నాయకులు**
**సాయి కృష్ణ కూటమి, ఖాకి హత్యకు కాపు కాస్తున్నారా?**
**దళిత నేత నీలం నాగేంద్రరావు ఆరోపణ**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)**
విజయవాడలో కూటమి ఖాకి లు హత్య చేసిన " కాపు " సాయి కృష్ణ కుటుంబ సభ్యులను ఇంటికి పిలిపించుకొని పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అదే కృష్ణలంక పోలీస్ అధికారులచే హింసకు గురికాబడి బాల్యాన్మరణం చెందిన క్రాంతి కుమార్ మాదిగ కుటుంబ సభ్యులను పరామర్శించకపోవడం మాదిగ కులానికి పెద్ద మాదిగ నన్న చంద్రబాబు కుల వివక్షకు నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర రాజధాని రాజ్యాంగ అమలు కేంద్రమైన అమరావతికి అవతల ఒడ్డున ఉన్న విజయవాడలో కాపు కులానికి చెందిన రౌడీ షీటర్ గాదే సాయి కృష్ణ ను కృష్ణలంక సీఐ నాగరాజు మరియు కొంతమంది పోలీస్ అధికారులు హింసించి సమితి శవాన్ని దహనం చేసి బూడిద చేసిన ఘటనలో వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా తన ఇంటికి పిలిపించుకొని ఓదార్చటం కూటమి ప్రభుత్వ కాపుల బలానికి నిదర్శనం అన్నారు. అలాగే కృష్ణలంక సిఐ నాగరాజు వేధింపులతో పోలీసుల హింసతో బలన్మరణం చెందిన పేరిపోగు క్రాంతి కుమార్ మాదిగ కుటుంబాన్ని రాష్ట్రంలో ఉన్న మాదిగల అందరికీ పెద్ద మాదిగని ప్రకటించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించకపోవడం ముఖ్యమంత్రి కుంటి రాజకీయానికి కుల వివక్షతకు నిదర్శనం అన్నారు. విజయవాడలోనే కాదు రాష్ట్రంలో గంజాయి విక్రయితల నుండి పట్టుకున్న గంజాయిని పోలీస్ అధికారులు కొంతమంది రౌడీ షీటర్ల చేత ఇన్ ఫార్మర్ల చేత మరల అక్రమంగా అమ్ముకుంటున్నారన్నారు. అలాగే విజయవాడ లాంటి కొన్నిచోట్ల డిమాండ్ ను బట్టి రౌడీ షీటర్లు నేరస్తుల చేత సివిల్ సెటిల్మెంట్లు చేయిస్తూ సామాన్యులను బెదిరిస్తున్నారన్నారు. పోలీస్ అధికారుల సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోకుండా ఎమ్మెల్యేలకు కప్పం కట్టి వేలంపాటలో పోలీస్ స్టేషన్లను కొనుక్కుంటున్న సిఐ నాగరాజు లాంటి వారికి విజయవాడలోనే పోస్టింగ్లు ఇవ్వడం ప్రభుత్వ కక్కుర్తి, ఖాకీ కుల పాలనకు దర్పణమన్నారు. కుల సంఘాలు ఏ కార్యక్రమాలు చేస్తున్నారో నిఘా పెట్టిన కూటమి ప్రభుత్వం స్పెషల్ బ్రాంచ్ గతంలో నియోజకవర్గానికి ఒక హెడ్ కానిస్టేబుల్ ఉంటే ఇప్పుడు ఒక స్టేషన్కు ఒక సీఐ, ఇద్దరు కానిస్టేబుల్ లను నియమించి మరల స్టేట్, సెంట్రల్ ఇంటెలిజెన్స్ పోలీసులను కూడా నియమించిందన్నారు. కానీ సుప్రీంకోర్టు ఆదేశాలతో పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఖాకిలకు కనక వర్షం



కురిపించే ల్యాండ్ సెటిల్మెంట్లు రౌడీల పేర్లతో దొంగల పేర్లతో కాపులు ఎస్సీ ఎస్టీ ముస్లింలపై ఖాకి హింస ధృతరాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఎందుకు తెలియటం లేదన్నారు. హత్యలు అత్యాచారాలే కాదు అలాగే రోడ్డు ప్రమాద బాధితులు తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కలవడానికి వెళుతున్న వారిని కూడా పోలీసులు ఫోటోలు తీసి వీడియోలు తీసి సుధీర ప్రాంత పోలీస్ స్టేషన్‌కు తరలించి, లంబాడి తల్లి చనిపోతే కూతురు ఫోటోలు తీసి కొత్త పట్టణం ఎస్ఐ సుధాకర్ లాంటి వాళ్లు అవమానించి బెదిరిస్తున్నారన్నారు. కాపు కాసిన కూటమి ప్రభుత్వంలో ఖాకిలే శిక్షలు వేస్తుంటే ఇంకా కోర్టులు ఎందుకని నీలం కూటమి ఖాకీ పాలన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం ధార్కానిపాడు గ్రామంలో వ్యక్తిగత కక్షలతో కాపు కులానికి చెందిన లక్ష్మీనాయుడును కమ్మ కులానికి చెందిన వారు ఇన్నోవా కారుతో గుద్ధి హత్య చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు చేసిన కాపు నాయకులు సాయి కృష్ణ ఖాకి హత్య పై సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. లక్ష్మీ నాయుడు హత్య పై రాష్ట్రవ్యాప్తంగా దారకానిపాడు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కమ్మ కులాన్ని దుమ్మెత్తి పోసిన కుటమి ప్రభుత్వ కాపు వీరులు విజయవాడ నడిబొడ్డులో జరిగిన సాయి కృష్ణ పోలీస్ హత్య శవ దహనం ఆంధ్రప్రదేశ్ చరిత్రకి మాయని మచ్చ అన్నారు. రాష్ట్రంలోని మాదిగలకు పెద్ద మాదిగనని చెప్పుకుంటూ చంద్రయ్య మాదిగ ఇంటికి వెళ్లి డప్పు కొట్టిన ముఖ్యమంత్రి విజయవాడలోనే క్రాంతి కుమార్ మాదిగ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా రాజేష్, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, తదితరులున్నారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి**
**గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**
**ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి**
**పి4తో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 20)**
గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం చింతలపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా చెత్త ఊడ్చి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, 40 లక్షలతో ఏర్పాటు చేసిన గాంధీ పార్క్ ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న ఆహారం కోడిగుడ్లు మంత్రి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. నేడు ఈ ఏడాదికి రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు కృషి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోడ్పాటుతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గులేకుండా వెన్నుపోటు అంటూ ఆ పార్టీ నేతలు నిరసనలు చేస్తున్నారు. గత ఐదేళ్ళు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీనే, అందుకే ఆ పార్టీని ప్రజలు 11 కు పరిమితం చేశారు. వైసీపీ నేతలు మహిళలపై కూడా దిగజారి విమర్శలు చేస్తున్నారు. వైసీపీ నేతలు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని మంత్రి స్వామి అన్నారు.





## సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

**యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్**






**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 20)**
స్థానిక గిద్దలూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డిలు హాజరై ఉపాధ్యాయుల సమస్యల మీద చర్చించారు.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయించే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం టెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యాహక్కు చట్టంలో మార్పులు చేయించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఎస్.ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన విషయాలు, మెమో నెంబర్ :57 కు సంబంధించిన 2003 డీఎస్సీ వారి పాత పెన్షన్ విధానాన్ని తెలియజేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసులు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ విషయాలను తెలియజేశారు. గిద్దలూరు డివిజన్లో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 600 మంది ఉపాధ్యాయులు సభ్యత్వం స్వీకరించిన సందర్భంగా మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి గిద్దలూరు డివిజన్ నాయకత్వాన్ని అభినందించారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ఆర్.టీ.ఈ యాక్ట అసంబద్ధ నిర్ణయాలు ఇన్ సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా న్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, మహిళా జిల్లా కార్యదర్శి మాధవి దేవి, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రా రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయచంద్రా రెడ్డి,కృష్ణయ్య, మురళీధర్ రెడ్డి, సలాం, హకీం, గిద్దలూరు డివిజన్ పరిధిలోని సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పోలయ్య, వేమయ్య, మహబూబ్ పిరా లను సన్మానించారు.

## ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 20)**
మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ






కార్యక్రమంలో భాగస్వామ్యులమవడం మన అదృష్టమని, విద్యార్థులందరూ యోగా ఆవశ్యకతను గుర్తించి నిరంతరం సాధన చేయాలని తెలిపారు. 'యోగా' వసుధైక కుటుంబ భావనను విశ్వవ్యాప్తం చేస్తుందని, 'యోగా' మనం ప్రపంచానికి అందించిన బహుమతని, విద్యార్థులందరూ తప్పనిసరిగా దీనిని సాధన చేసి మానసిక, శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. తరువాత వ్యాయామ అధ్యాపకులు ప్రదీప్ అందరిచేత యోగాసనాలు సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)
గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ‘ పల్లెనిద్ర ’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి లింగసముద్రం మండలంలోని యెర్రారెడ్డిపాలెం గ్రామంలో నిద్రించిన జిల్లా కలెక్టర్, శనివారం ఉదయాన్నే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటిని సరఫరా చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో అందిస్తున్న సేవలతో పాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత గ్రామ సచివాలయం వద్ద నరసింహ అనే వ్యక్తికి వినికిడి యంత్రాన్ని అందచేయడం జరిగింది. యెర్రారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన పల్లె నిద్ర కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ అనే వ్యక్తి వినికిడి యంత్రం కావాలని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు రాగా, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఒంగోలు నుండీ వినికిడి యంత్రాన్ని తెప్పించగా శనివారం ఉదయంనే సంబంధిత వ్యక్తికి జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు అందచేయడం జరిగింది. నా విన్నపాన్ని విని జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి ఒక రోజులోనే వినికిడి యంత్రాన్ని అందచేయడం పట్ల లబ్ధిదారుడు లక్ష్మీ నరసింహ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. డ్వామా అధికారులను పనుల వివరాలు, కూలీలకు వేతనం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి పశువుల పాల ఉత్పత్తిని మెరుగుపరచడానికి పశువుల దానాకు అనుబంధంగా ఖనిజ మిశ్రమం ప్యాకెట్స్ ను జిల్లా కలెక్టర్ అందచేసారు. గ్రామంలో పాడి పరిశ్రమను వృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం చెత్త సంపద నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు వర్మి కంపోస్టును తయారు చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఆదాయం వచ్చేలా నిర్వహణ కేంద్రం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి, నీటిని క్లోరినేషన్ చేస్తున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అనేక ఖనిజాలతో కూడిన ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ నీటినే తాగేలా జిల్లా కలెక్టర్, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సి కాలనీని సందర్శించి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే స్వచ్ఛ రథం వినియోగం పై కాలనీ వాసులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే శుక్రవారం రాత్రి లింగసముద్రం మండలం, ఎర్రారెడ్డిపాలెం గ్రామంలో ‘ పల్లెనిద్ర ’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో గ్రామస్తులు కొన్ని సమస్యలను తెలపడం జరిగిందన్నారు. ఆ సమస్యల పై ఉదయాన్నే గ్రామంలో పర్యటించి సంబంధిత సమస్య పరిష్కారంపై అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్థులతో మాట్లాడటం, ఆ గ్రామంలో నెలకొని వున్న సమస్యలను తెలుసుకుని సత్వరం పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించేలా కృషిచేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎలా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారనేది తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పల్లె నిద్ర కార్యక్రమం పై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రకాశం జిల్లా ముందుందని కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు కేసు నమోదు చేసినా దోషులను అరెస్టు చేయడం లేదు



(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జూన్ 20)
ఇటీవల ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం ఈదుమూడికి బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెం నుంచి మేతకోసం వలస వచ్చిన గొర్రెల పెంపకందారులపై దాడి జరిగింది. 8 మంది గ్రామ పెత్తందారులు దాడి చేసి కులం పేరుతో తిట్టి గాయపరచడాన్ని ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకలు పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకటరావు తీవ్రంగా ఖండించారు. శనివారం గొర్రెల పెంపకందారుల సమస్యలపై పెదారవీడు మండలంలో పర్యటన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు కేసు నమోదు చేసినా దోషులను అరెస్టు చేయడం లేదని, పైగా దాడికి గురైన వారి మీదనే కేసు నమోదు చేయడం జరిగిందని, పోలేసుల చర్యలు పక్షపాతంగా ఉన్నాయన్నారు. ఇది చాలా అన్యాయమన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, అక్రమంగా పెట్టిన కౌంటర్ కేసును ఎత్తివేయాలని, రాష్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేదంటే దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ ఈ నెల 23న మార్కాపురంలో జరిగే గొర్రెల పెంపకంబారుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా నాయకులు గంగరాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 20)
పురుగుమందులు వాడకుండా ప్రకృతి సహజ పద్ధతిలో పంటలు పండించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత రైతులకు సూచించారు. మార్కాపురం మండలం తిప్పాయిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం తో రైతులు పండిస్తున్న పంటలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనాలు వాడకపోవడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు, వానపాములు బతుకుతాయన్నారు. దీంతోపాటు భూసారం తగ్గకుండా ఉంటుందన్నారు. జీవామృతం, పశువుల పేడ, మూత్రం, వేప గింజలతో ఇంట్లోనే కషాయాలను తయారు చేసుకోవచ్చున్నారు. వీటి వాడకం తో నేలలో సేంద్రియ పదార్థం పెరగడం వల్ల తక్కువ నీటి తోనే పంటలు పండించుకోవచ్చని తెలిపారు. విత్తనం నుంచి ఎరువు దాకా అన్నీ రైతులే తయారు చేసుకోవడం వల్ల ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా తిప్పాయి పాలెం గ్రామంలో ఇటువంటి పంటలకు అవసరమైన వివిధ రకాల కషాయాలను తయారు చేస్తున్న బి గోవిందమ్మను, ప్రకృతి పద్ధతి విధానంలో సపోట, నేరేడు, సీతాఫలం, తదితర ఉద్యాన పంటలు పండిస్తున్న బిరుదుల నర్వ గ్రామానికి చెందిన వెంకటరెడ్డిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ నాయక్, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, ఉద్యానశాఖ అధికారి రమేష్, ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 20)
మండలంలోని పొన్నలూరు చెన్నుపాడు అంగన్వాడి కేంద్రాలలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు అంగన్‌వాడీ కేంద్రాలు అత్యంత కీలకమని, ఇక్కడ నేర్చుకున్న విషయాలు పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని అన్నారు. చిన్న వయసులోనే చదువుపై ఆసక్తిని, ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి తెలిపారు. ఏడాది కాలంలో చదువుతోపాటు వివిధ ఆటల్లో సాధించిన గ్రేడ్లను తెలిపే ప్రోగ్రస్ కార్డులను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మధురవాణి, గౌస్య, రాధ, ఎం పోలమ్మ, కాశమ్మ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## 500 మందిని పదవ తరగతి వరకు చదివించే బాధ్యత తీసుకున్నాం

### ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)
డీజేఆర్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి వరకు 500 మంది పేద విద్యార్థులను చదివించే బాధ్యత తీసుకున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు వెల్లడించారు. గత ఏడాది డీజేఆర్ ట్రస్ట్ ద్వారా చదువుతున్న 100 మంది విద్యార్థులు 7వ తరగతిలో చేరిన సందర్భంగా డీజేఆర్ ట్రస్ట్ తరపున ట్రస్టీ దామచర్ల నాగసత్యలత, డైరెక్టర్లు అనిషా లక్ష్మీ, తనూజా లక్ష్మీలతో కలిసి టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ దామచర్ల జనార్దన్ రావు బీకే క్లబ్ హౌసులో అందించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. గత ఏడాది 100 మంది విద్యార్థులకు ఫీజు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్ కు 40 లక్షల రూపాయలను డీజేఆర్ ట్రస్ట్ భరించిందన్నారు. మీరంతా బాగా చదివి మంచి స్థాయిలో ఉండాలన్నది మా ఆకాంక్ష అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎలా చదువుతుంది మానిటరింగ్ చేస్తూ ఉండాలని కోరారు. ట్రస్ట్ తరపున 100 మంది విద్యార్థులు ఎలా చదువుతుంది ఫాలో అప్ చేస్తూ ఉంటామని తెలిపారు. పేద మెరిట్ విద్యార్థులను చదివించే సమయంలో తాము పార్టీ చూడలేదన్నారు. ఎమ్మెల్యే గా, టీడీపీ సీనియర్ లీడర్ గా తాను ఎప్పుడూ పార్టీ చూడకుండా, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను చదివించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ చైర్మెన్ కామేపల్లి శ్రీనివాసరావు, టీడీపి నగర అధ్యక్షుడు బండారు మదన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ, స్త్రీశిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

### బాలకార్మిక నిర్మూలనే లక్ష్యంగా పలు దుకాణాలలో సోదాలు
### షాపులలో మైనర్లుంటే కేసులే
### కనిగిరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మేకల భోపాల్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 20)
పొదిలి పట్టణంలో పలు వ్యాపార కేంద్రాలలో లేబర్ ఆఫీసర్, ఐసిడిఎస్ అధికారులు సంయుక్తంగా శనివారం తనిఖీలు నిర్వహించారు. మైనర్ పిల్లలను వ్యాపార కేంద్రాలలో పనులు చేపిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కనిగిరి అసిస్టెంట్ లేబర్ అధికారి మేకల భోపాల్, ఐసిడిఎస్ అధికారి పి సుధా మారుతిలు వేసవి సెలవులు రావడంతో చిన్నారులు పలు దుకాణాలలో పనిచేస్తు చదువు దూరం కాకడదని, బడి ఈడు పిల్లలు తప్పసరిగా పాఠశాలలో ఉండాలని వారు తెలిపారు. వ్యాపార కేంద్రాలలో మైనర్లు పట్టుబడితే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఆర్దిక స్దామత సరిలేక పోతే ప్రభుత్వ పాఠశాలలో తామే చేర్చి వారికి హాస్టల్ వసతి కుడా కల్పిస్తామని తెలిపారు. వ్యాపార కేంద్రాలలో ఎట్టి పరిస్థితుల్లో మైనర్లు ఉండరాదని హెచ్చరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 20)
గిద్దలూరు నియోజకవర్గం పట్టణంలోని గిద్దలూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలు, వీధులు మరియు బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర" కార్యక్రమంతో పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. గిద్దలూరును ఆదర్శవంతమైన పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొని పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు.

## ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)
ఒంగోలులో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షల సందర్భంగా విద్యార్థుల రాకపోకలు సజావుగా సాగేందుకు శనివారం ఒంగోలు జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించినట్లు సిఐ మౌలా షరీఫ్, ఆర్‌పి ఎస్ఐ టి శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేర్చాలని, సాధారణ ఆటో ఛార్జీలనే వసూలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు ఛార్జీలు డిమాండ్ చేయరాదని ఆటో డ్రైవర్లకు సూచించినట్లు తెలిపారు. ఒంగోలులో మొత్తం 6 నీట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారికి వివరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

## బహిరంగ మద్యపానం నిషేధం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 20)
నడిరోడ్డు పై, పబ్లిక్ స్థలాల్లో లేదా ఇష్టారాజ్యంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు. చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సిఐ టి అరుణకుమారి తెలిపారు. ప్రభుత్వ అధికారికంగా అనుమతించిన వైన్ షాపులు, వాటికి అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో మాత్రమే మద్యం సేవించాలన్నారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై మద్యం తాగుతూ పట్టుబడిన 30 మందిపై ఇప్పటికే కేసులు నమోదు చేశారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. మద్యం ప్రియులంతా నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలి.

# ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజా బాబు











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)
ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవంతో జీవనం సాగించవచ్చునని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. శనివారం కందుకూరు నియోజక వర్గం, లింగసముద్రం మండలం, వెంగళాపురం గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. రాత్రి ఎర్రారెడ్డిపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి, ఉదయనే గ్రామంలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ఎట్లా పనిచేస్తున్నాయో పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే ప్రజల యొక్క సమస్యలు, అవసరాలను ప్రజల వద్దకే వచ్చి తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించేలా కృషిచేయడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో అనేక రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవగాన కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు. పరిసరాల శుభ్రత అనేది గౌరవానికి సంబంధించిన విషయమని, తన ఇళ్ళు, తన వీధి, తన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని రాబోవు తరాలకు మంచి కలుషితం లేని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి అందించేలా విడివిడిగా డస్ట్ బిన్స్ అందించడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకొని రోజు వారీ చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తగా వేరుచేసి పంచాయతీ వారికీ అందించేలా సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను జిల్లా కలెక్టర్ అందచేసారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసన సభ్యులతో కలసి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లల యోగక్షేమాలను అడిగితెలుసుకొని వారితో ముచ్చటించడం జరిగింది. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్ధులతో ముచ్చటించి ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియచేసారు. బాగా చదువుకోవాలని, బాగా చదువుకుంటేనే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 20)
కందుకూరు నియోజకవర్గ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలోని మాలకొండలో వెలిసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశి లతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు అధికార లాంచనాలతో స్వాగతం పలికారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో కలసి దేవస్థానం ఆవరణలో 5.60 కోట్లతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా యోగా సాధన చేసిన విద్యార్థులతో జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు ముచ్చటించి ఫోటోలు దిగారు. జిల్లా కలెక్టర్ వెంట డి పి ఓ వెంకటేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.











## డ్రైవింగ్ చేయాలంటే లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి

### సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 20)
రహదారులలో డ్రైవింగ్ చేయాలంటే లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథరెడ్డి సూచించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బుక్ షాప్ సెంటర్ నందు సబ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. త్రిబుల్ రైడింగ్ లైసెన్స్ లేని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులకు చలానాలు విధించారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని, ఓవర్ స్పీడ్‌గా వెళ్లడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఇద్దరికి మించి ముగ్గురు బైక్ పై ప్రయాణం చేయడం, సీట్ బెల్ట్ ధరించకుండా డ్రైవింగ్ చేయడం, మీ ప్రాణాలకే ప్రమాదమని సబ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల విడుదల







(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, జూన్ 20)
మండలంలోని స్కూల్ ఆవరణలో శనివారం రోజున అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ నిధుల విడుదల నియోజక వర్గ స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. 2026–27 కు సంబంధించి అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద కందుకూరు నియోజకవర్గం లో 5 మండలాలకు సంబంధించి లబ్ధిదారులు 31703 లబ్ది పొందిన మొత్తం 15.85 కోట్లు అదే ఉలవపాడు మండలం లో లబ్ధిదారులు 5317 లబ్ది మొత్తం 2.66 కోట్లు. అలాగే పీఎంకిసాన్ నియోజకవర్గం లబ్ధిదారులు 27097 లబ్ది మొత్తం 5.42 కోట్లు అలాగే ఉలవపాడు మండలం లబ్ధిదారులు 3985 లబ్ది మొత్తం 80 లక్షలు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ హిమావంశీ, నియోజకవర్గ పరిశీలకులు మట్ట శ్రావణిరెడ్డి, ఆత్మ పి డి రత్నమంజుల, కందుకూరు ఏడిఏ కేవీ శేషారెడ్డి, అన్ని మండలాల వ్యవసాయాధికారులు, నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 20)
మునిసిపల్ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఖాదర్ వలి డిమాండ్ చేశారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఏఐటీయూసి పిలుపు మేరకు శనివారం మునిసిపల్ కార్యాలయం వద్ద నాసర్ వలి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఆప్కాస్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు 12వ పీఆర్సీ అమలు చేయాలని, 30% మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. చనిపోయిన మున్సిపల్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ కు వినతి పత్రం అందచేశారు. 22వ తేదీ నియోజకవర్గ ఎమ్మెల్యేకు వినతి పత్రాల కార్యక్రమాన్ని, 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు, జులై 7న చలో విజయవాడ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొని కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు సిహెచ్ రవి, సుబ్రహ్మణ్యం, ఆలూరి కోటయ్య శేషయ్య, మస్తాన్, తాజుద్దీన్, యేసుబాబు, మధు, ఐజక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ (రజక) కాలనీ ప్రజల నీటి కష్టాలు తీర్చిన ఎంపీడీవో జయరాం నాయక్

### కాలనీ మహిళల అభినందలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 20)

మండల కేంద్రమైన తర్లుపాడులోని నాయుడుపల్లిబీసీ (రజక) కాలనీలో ఇటీవల సుమారు 15 రోజుల పాటు మోటార్ మరమ్మతులు చేపించాక ఫర్లాంగ్ దూరంలో ఉన్న గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌కు వెళ్లి సైకిల్స్, మోటార్, బైకులు పై, కొంత మంది బిందెలతో కాలినడకన మోసుకుని నీరు తెచ్చుకుంటున్న వైనం పై ఇటీవల పత్రికల్లో కథనాలు రావడం పాటకులకు విధితమే. ఈ క్రమంలో కాలనీ వాసులందరూ మహిళలు ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలపడం జరిగింది. నీరు లేక ఎదుర్కొంటున్న కష్టాల గురించి ఎంపీడీవో జయరాంనాయక్కు వివరించడం జరిగింది. దీంతో ఆయన వెంటనే స్పందించి త్వరలో మోటార్, మరమ్మతులు చేపించి మీ సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంపీడీవో ఉత్తర్వుల మేరకు ఈఓఆర్‌డి జోజి శనివారం దగ్గర ఉండి మోటార్ మరమ్మతులు చేపించి వారికి నీటి కష్టాలుతీర్చడం జరిగింది. కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన కొళాయిలన్నింటి నిండి నీరు వస్తున్నాయా, రావటం లేదా అని కూడా ఈఓఆర్‌డి జ్యోజి పరిశీలించడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి జోజి, వాటర్ మెన్ షేక్ బాదుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలందరూ ఎంపీడీవో జయరాం నాయక్‌కు సంబంధిత అధికారులందరికీ అభినందనలు తెలియజేశారు.

## పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 20)

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నిర్వహిత సహజ వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహజ వ్యవసాయ స్టాల్స్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా చీరాల నియోజకవర్గ పరిధిలోని 7,408 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.4.61 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే మాలకొండయ్య అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 46.85 లక్షల మంది రైతుల ఖాతాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. మొదటి విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,125 కోట్ల ఆర్థిక సాయం జమ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో చల్లారెడ్డిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కీర్తి పూర్ణ, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధుల పంపిణీ







(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 20)

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నిర్వహిత సహజ వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహజ వ్యవసాయ స్టాల్స్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా చీరాల నియోజకవర్గ పరిధిలోని 7,408 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.4.61 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే మాలకొండయ్య అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 46.85 లక్షల మంది రైతుల ఖాతాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. మొదటి విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,125 కోట్ల ఆర్థిక సాయం జమ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లారెడ్డిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కీర్తి పూర్ణ, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలిచి గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల సందర్భంగా ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం పిఎం–కిసాన్ ద్వారా రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రూ.14,000 చొప్పున మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. ఈ రోజు విడుదలైన తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు జమ అవుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.782.55 కోట్లు అని పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో 9260 మంది రైతులకు రూ 23.514 కోట్లు అందనున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ కార్యకర్తలు, రైతులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శుభ్రతే ఆరోగ్యానికి ముందడుగు

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 20)

మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ సమీప ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని చెత్త తొలగించి, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ప్రజల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. భూమి, వాయు, నేల కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో స్వచ్ఛత పై అందరం దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గత 16 నెలలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య కార్మికులను కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరిని మదన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 20)

తిరుపతి ఏమ్మెల్యే ఆరిని శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు మదన్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా మదన్ అన్నను జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, బోయిన రాయుడు, కంట కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్, జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 20)

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో, పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్, పోలీస్ కార్యాలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. గుణపం, పారలు ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చనని, మన చుట్టూ ఉంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యతని ఆర్ఐ సీతారామిరెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రతిజ్ఞను కూడా చేశారు.

## పిల్లలకు మంచిగా భోజనం పెట్టండి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురండి

### చుండి మోడల్ స్కూల్‌ను విజిట్ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### సౌకర్యాల పై విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 20)

వలేటివారిపాలెం మండలం చుండి మోడల్ స్కూల్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీరు, ఇతర వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా, తనకు మెసేజ్ చేస్తే వెంటనే స్పందిస్తానని చెబుతూ వారికి తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. భోజనం రుచిగా, నాణ్యతగా ఉండేలా తయారు చేయాలని కుకింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు, పలు అంశాలపై ప్రిన్సిపల్ తో చర్చించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పలువురు నాయకులు ఉన్నారు.